5. ఇలను భక్తులు గూడుకొనియా – బలము గల్గిన దేవుని = వెలయు స్తుతి
వే నోళ్లతోడను – విసుగు జెందక జేయుడి ॥నీతి॥

6. ఆత్మ నీవిఁక మేలుకొని శు – ద్ధాత్మఁ యేసునిఁ దండ్రిని = త్రిత్వమగునా
యేక దేవుని – హర్షమున సేవింపవే ॥నీతి॥

– పసుపులేటి దావీదు

## 6 యెహోవా స్తుతి

రా – యమన్ తా – ఆది

భీకరుండౌ మా యెహోవా – [1]పీఠ మెదుటం గూడరే – యేకమై
సాష్టాంగపడి సర్వేశ్వరుని గొనియాడరే ॥భీకరుండౌ॥

1. మట్టితోనే మమ్ము నెల్ల – మానవులుగ సృజించెను = ఇట్టి శక్తుండౌ ప్రభు
న్మే మెచ్చుగా మది నెంతుము ॥భీకరుండౌ॥

2. [2]ఏరితోడు లేక మము స – ర్వేశ్వరుఁడు సృష్టించెను – ధారుణిం దా
నొక్కఁడే మా – దైవమని పూజింతుము ॥భీకరుండౌ॥

3. [3]పుట్టగిట్టంజేయఁదానై – నట్టి దేవుని శక్తిని = బట్టుగా లోకస్థులారా –
ప్రస్తుతింపరె భక్తిని ॥భీకరుండౌ॥

4. మేటి సంగీతంబులుపై – మింట [4]నారవ మొందను = జాటరే వేవేల
నోళ్ళన్ సన్నుతుల్ ప్రభు వందను ॥భీకరుండౌ॥

5. మిక్కిలి కష్టంబులతో – [5]మిత్తికిని బాల్పొందను = దిక్కులేని గొఱ్ఱె
లట్లుఁ – దిరుగఁ జేర్పన్ మందను ॥భీకరుండౌ॥

## 7 దైవ నామ స్తుతి

(చాయ : దేవుడా , నను గావుము)

రా – శంకరాభరణము తా – తిశ్రజాతి ఏక

1. సన్నుతింతుమో ప్రభో – సదమలమగు భక్తితో
కన్నతండ్రి కావుమా – కలుషము నెడబాపుమా॥

[1]సింహాసనము [2]ఎవ్వరి. [3]చంపను [4]మ్రోత. [5]చావు



2. నీతిసూర్య తేజమా – జ్యోతిరత్న రాజమా
పాతకజన రక్షకా – పతితపావన నామకా॥

3. మానవ సంరక్షకా –దీన నిచయ పోషకా
దేవమానవ నందనా –దివ్య సుగుణ మందనా॥

4. ప్రేమ తత్వబోధకా – క్షేమదాత వీవెగా
కామిత ఫలదాయక – స్వామి యేసు నాయక॥

5. పాపచింతలన్నిటిన్ – పారదోలుమో ప్రభో
నీ పవిత్ర నామమున్ – నిరతము స్మరియించెదన్॥

– బొంతా సమూయేలు

## 8 సర్వశక్తుని స్తోత్రగానము

రా – బిలహరి (చాయ: యేసునాధ కథా సుధారస) తా – త్రిపుట

సర్వ శక్తుని స్తోత్రగానము – సల్పరే జగ మెల్లను= నిర్వహించును దాస
భారము – నిత్య మెద రాజిల్లను ॥సర్వ॥

1. ముదముతో నిర్మాణకుండగు – మూల కర్తను బాడరే = వదన [1]మీక్ష్మాన్వంచి
దేవుని వందనముతో వేఁడరే ॥సర్వ॥

2. వేదపారాయణము సేయుచు – విశ్వ మంత జయింపరే = సాదరముగా
దేవు నిఁక మీ – స్వాంతమునఁ బూజింపరే ॥సర్వ॥

3. ఎదను విశ్రాంతిన్ పరేశుని – హెచ్చుగా నుతిఁజేయరే = సదమలంబగు
భక్తితో మీ – సర్వ మాయన కీయరే ॥సర్వ॥

4. చావు పుట్టుక లేనివాఁడుగ – సంతతము జీవించును = ఈవు లిచ్చుచుఁ
దన్ను వేఁడు మ – హేష్టులను రక్షించును ॥సర్వ॥

5. దాసులై దేవునికి నెదలో – [2]దర్పమును బోఁగాల్పరే = యేసుక్రీస్తుని
పుణ్యవస్త్రము – నే మరక మైఁదాల్పరే ॥సర్వ॥

– మిక్కిలి సమూయేలు

[1]భూమిపై వంచి. [2]గర్వమును.